
సాక్షి
అన్నమయ్య జిల్లా
శుక్రవారం । 8 । డిసెంబర్ । 2023



నేటి నుంచి కుంభాభిషేకం

రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభ ద్రస్వామి వారి ఆలయ పశ్చిమ రాజ గోపుర కుంభాభిషేకం, సాలహార మహోత్సవాలు నేటి నుంచి జరగనున్నాయి. -8లో



ప్రమాదాలను నివారిద్దాం

విద్యుత్ వలన సంభవించే ప్రమాదాలను భద్రతా నియమాలను పాటించి నిలువ రిద్దామని విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎస్.రమణ సూచించారు. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.190	రూ.260
రెండోరకం	రూ.100	రూ.186



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 262 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	370	440
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 375.300 కిలోలు

న్యూస్‌రీల్

పోలీస్ స్టేషన్ తనిఖీ

పెద్దమండ్యం: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్టారావు గురువారం రాత్రి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను, స్టేషన్‌లో ఉన్న గదులను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాలు, రౌడీ షీటర్లు, సస్పెక్టెడ్ షీట్ ఉన్న వారిపట్ల నిఘా ఉంచాలని సూచించారు. స్టేషన్ లో ఉన్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ములకలచెరువు సిఐ శివాంజనేయులు, ఎస్ఐలు రామాంజనేయుడు, ఏఎస్ఐ ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే ప్రాసెసింగ్ కేంద్రం ప్రారంభం

రాయచోటి: జిల్లా రీ సర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణలోని సర్వే విభాగ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ గురువారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన రీసర్వే ప్రాసెసింగ్ కేంద్రాన్ని జిల్లాలోని సర్వేయర్లు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. అలాగే రీసర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని సర్వేయర్లు అందరికీ ఉపయోగకరమైన ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్‌ను అభినందించారు. సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న సర్వేయర్లు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సర్వేశాఖ కమిషనర్ సిద్దార్థ జైన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం రాయచోటిలో ప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్‌ఓ సత్యనారాయణ, సర్వేశాఖ ఏడి జయరాజ్, సర్వేశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ ఆహారపదార్థాలు తయారు చేస్తే చర్యలు



మాట్లాడుతున్న జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రాయచోటి: కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ వ్యాపారస్తులు, హోటల్ యజమానులను హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో జేసీ అధ్యక్షతన ఆహార భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఆహార పదార్థాల తయారీలో వ్యాపారులు నాణ్యతను, పరిశుభ్రతను విధిగా పాటించాలన్నారు. వంట నూనెను రెండు, మూడు సార్ల కంటే ఎక్కువ వాడకూడదని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో హానికరమైన రంగులు పడరాదని చెప్పారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ కె.షమీమ్‌బాషా, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ సి.అంజనేయులు పాల్గొన్నారు.

రైతుల వివరాలు సేకరిస్తాం

సంబేపల్లి: మిచాంగ్ తుపాను ధాటికి పంట దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతు వివరాలు సేకరిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. గురువారం దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుల వివరాలను పారదర్శకంగా సేకరించాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. జిలా వ్యాప్తంగా 12 మండలాల్లో 77 గ్రామాల్లో 1461 మంది రైతులకు చెందిన వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలు 590.6 హెక్టార్లలో నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలు వెంటనే పంపాలన్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే గ్రామాల్లో ఆర్‌బీకే సిబ్బంది పంటలను పరిశీలిస్తారన్నారు. పంటనష్టం జాబితాను ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. .

17న థిల్లాన సాంస్కృతిక పోటీలు

మదనపల్లె సిటీ: థిల్లానా ది మెగా ఫెస్ట్ ఆఫ్ టాలెంట్ సాంస్కృతిక పోటీల పోస్టర్లను గురువారం ఆర్డీవో ఎం.ఎస్.మురళి ఆవిష్కరించారు. పోటీల నిర్వాహకుడు, డాన్స్ మాస్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 17న బీటీ కాలేజీలో థిల్లాన సాంస్కృతిక పోటీలు జరుగుతాయన్నారు. నృత్యం, సంగీతం, చిత్రలేఖనం, మెహందీ, మొబైల్ ఫొటోగ్రఫీ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్, మెడల్ ఇవ్వనున్నట్లు చెప్పారు. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈనెల 12వతేదీలోపు తమ పేరును ముందస్తు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 96764 99064 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు నాగరాజ్, విఎఎఫ్ సభ్యులు గుంపు భానుప్రకాష్, ఇంద్రు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు నందనవనం

అరుదైన వృక్షాలు..పక్షుల కిలకిల రావాలు. వన్యప్రాణుల కేరింతలు..ఇలాంటి ప్రకృతి రమణీయ దృశ్యాలను పచ్చికబయలులో కూర్చొని చూడాలని అందరికీ ఉంటుంది. కానీ ఉరుకుల పరుగులు జీవితం గడిపే నగరవాసికి అలాంటి అవకాశం తక్కువ. నిత్యం ఒత్తిడితో గడిపే వీరికి ఆహ్లాదం పంచేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సిద్ధమైంది. అటవీభూముల పరిరక్షణతోపాటు ప్రజల ఆహ్లాదం కోసం 'నగరవనాలను జిల్లాలో పలుచోట్ల ఏర్పాటు చేస్తోంది.

- జిల్లాలో నాలుగుచోట్ల నగరవనాల ఏర్పాటు
- ఆరున్నరకోటి వ్యయంతో నిర్మాణం
- నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం



నగరవనం నమూనా

రాజంపేట: ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు ప్రభుత్వం నగరవనాలను ఏర్పాటుచేస్తోంది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం జిల్లాలో నాలుగుచోట్ల నగరవనాలకు రూపకల్పన చేస్తోంది. జిల్లాలో దాదాపు పట్టణ శివార్లలో అటవీ ప్రాంతంలో అటవీ అందాలు తిలకించే విధంగా ఇవి రూపుదిద్దుకుంటున్నాయి. దీనికి సంబంధించినిర్మాణ పనులు శరవేగంతో ముందుకుసాగుతున్నాయి. ప్రకృతి అందాలు కనవిందుచేయనున్నాయి.

రోజంతా ఉల్లాసం..

నగరవనాలు ఏర్పాటైతే పిల్లలు, పెద్దలు అనే తేడాలేకుండా రోజంతా అక్కడ ఉల్లాసంగా గడపవచ్చు. ట్రెక్కింగ్, బోటింగ్, వాకింగ్ ట్రాక్, వన్యప్రాణాలను విశిష్టతను వివరించే విజ్ఞాన కేంద్రాలు, ఎన్నో రకాల



రాయచోటిలో నగరవనం పనులు

పక్షుల బొమ్మలు, వాచ్‌టవర్, వివిధ రకాల ఆయుర్వేద మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు. అలసిపోతే సేద తీరేందుకు అక్కడక్కడ పుట్టగొడుగుల ఆకారంలో ఉండే పగోడాలు, కుటుంబ సభ్యులు భోజనం చేసేందుకు క్యాంటీన్, పిల్లల కోసం ప్రత్యేకంగా పార్కులు, ఆటవస్తువులు ఏర్పాటు చేయనున్నారు. నామమాత్రపు ఫీజు (పిల్లలకు రూ.10, పెద్దలకు రూ.20)తో ప్రవేశించి నగరవనంలో అటవీఅందాలనీ కళ్లారా వీక్షించవచ్చు. జిల్లాలో రాయచోటి, రాజంపేట , రైల్వేకోడూరు, మదనపల్లె పట్టణాలకు సమీపంలో నగరవనాలు అందుబాటులోకి రానున్నాయి.

వనాల్లో పవిత్ర వృక్షాలు



నగరవనాల్లో కేవలం ప్రకృతి అందాలకే పరిమితం చేయడంలేదు. పవిత్ర వృక్షాలును ఏర్పాటుచేస్తున్నారు. సంప్రదాయబద్ధంగా కావాల్సిన మొక్కలను పెంచనున్నారు. వివిధ దేవతామూర్తుల పేరిట వెలసిన మొక్కలు, పూలను కూడా ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

పట్టణానికి దగ్గరగా నగరవనాలు..

పట్టణం	దూరం (కి.మీ)	వ్యయం (రూ.లలో)
రాయచోటి	1.50	2కోట్లు
రాజంపేట	6.50	2కోట్లు
మదనపల్లె	టౌన్	2కోట్లు
రైల్వేకోడూరు	1.50	50లక్షలు



ప్రజలకు అటవీ అందాల ఆహ్లాదం పంచడమే లక్ష్యం



ప్రజలకు అటవీ అందాల ఆహ్లాదం పంచడమే నగవనాల నిర్మిత లక్ష్యం. ప్రకృతిని కాపాడుకోవడం. అడవులపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వం నగరవనాల నిర్మాణానికి ఆరున్నర కోటి నిధులను విడుదల చేసింది. అన్నమయ్య జిల్లాలో నాలుగు చోట్ల వీటిని అభివృద్ధి చేస్తున్నాము. ఒక్కొక్క నగరవనం 50 హెక్టార్లలో ఏర్పాటు చేశాం. ప్రకృతి ప్రేమికులు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు వీటిల్లో ఆనందంగా గడపొచ్చు.

-వివేక్, జిల్లా అటవీశాఖాధికారి

సంతోషంగా ఉంది



రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు, మదనపల్లె లో నగరవనాలు ఏర్పాటుచేయాలని జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంతోషదాయకం. నగరాలకే పరిమితమైన వాటిని నియోజకవర్గ స్థాయిలోనూ ఏర్పాటుచేయడం శుభపరిణామం. ప్రజల సంక్షేమంతోపాటు మానసికోల్లాసం కోసం ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తోంది. నగరవనం సందర్శనతో వత్తిడితో గడిపే వారికి ఆటవిడుపులా ఉంటుంది.

-దండుమణి, ఎస్‌బీఐ రిటైర్డ్ మేనేజరు, సాతుపల్లి, రాజంపేట

అందరికీ ఆటవిడుపు



అటవీశాఖ ఆధ్వర్యంలో పట్టణ శివారు ప్రాంతంలో ఏర్పాటుచేస్తున్న నగరవనం ప్రజలకు ఆహ్లాదంతోపాటు ఆరోగ్యానికి దోహదపడుతుంది. నిత్యం పని ఒత్తిడితో మానసికంగా ఇబ్బందులు పడుతున్నవారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వాకింగ్ చేయాలనుకున్నవారికి ఇది చక్కని ప్రదేశం. పట్టణంలో ఏర్పాటుచేయనున్న నగరవనం అందరికీ ఆటవిడుపుగా ఉంటుంది.

-టీఎస్‌పి కృష్ణమూర్తి, రచయిత, మదనపల్లె

రాజంపేటలో రంగమ్మత్త సందడి



ఎంజీఆర్ మాల్ ప్రారంభానికి వచ్చిన అనసూయ

రాజంపేట: రాజంపేట పట్టణంలో సినీనటి అనసూయ భరద్వాజ సందడి చేశారు. తిరుపతి రహదారిలోని చెన్నై ఎంజీఆర్‌మాల్‌ను ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, కమిషనరు జనార్దన్‌రెడ్డి, ఏబీటీఎస్ వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని చూసేందుకు రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి యువత పెద్దఎత్తున వచ్చారు. అనంతరం మీడియాతో అనసూయ మాట్లాడుతూ రాజంపేటలో ఎంజీఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఎంజీఆర్‌మాల్ అధినేత గిరిధర్ మాట్లాడుతూ మధ్యతరగతికి కుటుంబానికి సరసమైన ధరల్లో నాణ్యమైన దస్తులను అందచేయడమే తమ లక్ష్యమన్నారు.



మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



రాయచోటిలో లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆటోల అప్పగింత



రాజంపేటలో దుర్గమ్మ ఆటోలో పయనిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్

రాయచోటి: మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్నతి - మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు మంజూరైన ఆటో రిక్షాలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతి- మహిళా శక్తి పథకం కింద ఎస్సీ, ఎస్టీ నిరుపేద మహిళలకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ లేని రుణాల ద్వారా అన్నమయ్య జిల్లాలో 11 మందికి ఆటోలు ఇచ్చినట్లు చెప్పారు. ఇందులో ఒక్కో లబ్ధిదారు 10 శాతం వాటా చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగిలిన 90 శాతం వడ్డీ లేని రుణం ద్వారా 48 కంతుల్లో తిరిగి డబ్బు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆటోలను లబ్దిదారులు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళా లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆటోలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సేవలు వెలకట్టలేనివి

దేశ రక్షణలో ప్రాణాలకు ఎదురొడ్డి సైనికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాయుధ దళాల నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ నిధికి తనవంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్ విరాళం అందజేశారు. అలాగే జిల్లాలోని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాలపై దేశం గర్విస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి ఐజీ రఘురామయ్య, కార్యాలయ సిబ్బంది నవనీశ్వర్ రెడ్డి, సురేష్ కుమార్, ఎన్‌సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లోపాలు లేని ఓటరు జాబితా రూపొందించాలి

చిన్నమండెం: లోపాలు లేని ఓటరు జాబితా రూపొందించాలని, ఇందులో బీఎల్‌ఓల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం టి.చాకిబండ గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. బీఎల్‌ఓల వద్ద ఉన్న ఓటరు జాబితా రిజిస్టర్లను తనిఖీ చేశారు. ముసాయిదా జాబితా ప్రచురించిన తేదీ నుంచి నేటి వరకు సదరు సచివాలయ పరిధిలో ఇంటింటి పరిశీలన, ఫామ్ 6,7,8, 8ఏ ఎన్ని వచ్చాయి. వాటిలో పరిశీలించి.. పరిష్కరించినవి ఎన్ని, జంక్ క్యారెక్టర్ ఓట్లు, ఒకే డోర్ నెంబర్‌పై 10 కంటే ఎక్కువ ఓట్లు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఫామ్ 6,7,8, 8ఏలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించి బీఎల్‌ఓలు రిజిస్టర్‌లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు. 18-19 యువ ఓటర్ల సంఖ్య ఎంత, నమోదు శాతం అంశాన్ని కూడా పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనునాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేయాలి

రాయచోటి: మిచాంగ్ తుపాను ప్రభావంతో జిల్లాలో జరిగిన పంట నష్టాన్ని పకడ్బందీగా అంచనా వేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కెఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో జిల్లాలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లకు సంబంధించి వివిధ పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పంటనష్టం వివరాలు పక్కాగా నమోదు చేసి వెంటనే నివేదికను పంపాలన్నారు. ఇందులో ఏ ఒక్క రైతు దగ్గర నుంచి కూడా ఫిర్యాదులు రాకూడదన్నారు.

కేజీబీవీల్లో పంచతంత్ర

- ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం
- వంద రోజుల ప్రణాళిక అమలు



తంబళ్లపల్లె కేజీబీవీలో ప్రత్యేక తరగతుల నిర్వహణ

మదనపల్లె సిటీ: మదనపల్లె సిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్ష. ఇందులో భాగంగా విద్యా వ్యవస్థలో విన్నూత మార్పులకు ప్రభుత్వం ఇదివరకే శ్రీకారం చుట్టింది. బైజూస్, డిజిటల్ కంటెంట్, ఇంట్రాక్టివ్‌ప్లాట్ ప్యానెల్ ద్వారా విద్యా బోధన చేపట్టి విద్యార్థులకు కార్పొరేట్‌కు మించి అన్ని వసతులను కల్పించింది. వివిధ కారణాలతో మధ్యలోనే చదువు మానేసిన వారి కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో(కేజీబీవీ) అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికను రూపొందించింది. దీనిని వంద రోజుల్లో సాధించేలా చర్యలు చేపట్టింది. కేజీబీవీలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయి. గత ఏడాది జిల్లాలో 753 మంది పది పరీక్షలకు హాజరుకాగా 55 మంది మాత్రమే ఉత్తీర్ణలయ్యారు. ఇంటర్మీడియట్‌లో నాలుగు కేజీబీవీలలో ఒక్కరు కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాలు నిరాశ కలిగించాయి. దీనిని అధిగమించి 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పంచతంత్ర ప్రణాళికను సిద్ధం చేసింది. ఉపాధ్యాయులు, మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు, బాలికాభివృద్ధి అధికారులు, ప్రిన్సిపాల్‌ల సమన్వయంతో విధివిధానాలను రూపొందించి క్షేత్రస్థాయిలో పాఠశాలలకు పంపించారు. ఇందులో రోజువారీ చేపట్టాల్సిన కార్యక్రమాలను కూడా నిర్దేశిస్తూ ఉత్తర్వులను ఆయా కేజీబీవీలకు పంపారు. గత ఏడాది పదోతరగతి, ఇంటర్మీడియట్‌లలో ఉత్తీర్ణత శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువ రావడంతో ఈ మేరకు పంచతంత్ర కార్యక్రమాన్ని కేజీబీవీల్లో అమలు చేస్తున్నారు. పది,ఇంటర్ తరగతుల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

ఉత్తమ ఫలితాలు సాధిస్తే నగదు ప్రోత్సాహకాలు

ప్రతి ఉపాధ్యాయురాలు కనీసం 15 మంది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుని అందరూ ఉత్తీర్ణత సాధించేలా ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేస్తున్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేయడం, వారాంతపు పరీక్షలు నిర్వహించడం, చదువులో వెనుబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు తల్లిదండ్రుల సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా జిల్లా విద్యాధికారులు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఇప్పటికే జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం ద్వారా పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రోత్సాహక నగదు పురస్కారాలు అందజేస్తున్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా కేజీబీవీల్లో చదివే వారిలో మంచి ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థినికి రూ.5వేలు నగదు, ప్రోత్సాహకాన్ని కూడా సమగ్రశిక్ష ఇప్పటికే ప్రకటించింది. అలాగే ఖాళీ ఉన్న పోస్టులలో గెస్ట్ ఫ్యాకల్టీను నియమించుకోవాలని సూచించడం జరిగింది. ఇదివరకు గెస్ట్ పీజీటీలుగా అరకొర వేతనంతో పని చేస్తున్న వారికి వేతనాలను కూడా వంద శాతం పెంచారు. దీంతో రాబోయే రోజులలో బాలికా విద్య మరింత పటిష్టం కానుంది.

ఎంతో ఉపయోగకరం

పంచతంత్ర కార్యక్రమం ఉపయోగకరం. దీని ద్వారా వందశాతం ఫలితాలు సాధించవచ్చు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన స్టడీ మెటీరియల్ కూడా ఇస్తారు. -శ్రీరాం పురుషోత్తం, డీఈఓ.

అయ్యప్పల కోసం ప్రత్యేక రైలు!

- ఫలించిన రాజంపేట,కడప ఎంపీల కృషి
- భక్తుల్లో హర్షాతిరేకాలు

రాజంపేట/కడప కోటిరెడ్డిసర్కిల్: వైఎస్సార్ ఉభయ జిల్లాల్లో అయ్యప్పల కోసం రైల్వేశాఖ శబరిమలైకు తొలిసారిగా ప్రత్యేక రైలును పట్టాలెక్కిస్తున్నారు. ఈ విషయంపై రాజంపేట,కడప ఎంపీలు పీవీ మిధున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, చేసిన కృషి ఫలించింది. ఇప్పటికే అయ్యప్పలబండిగా పేరొందిన జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రెగ్యులర్‌గా కొనసాగుతోంది. జిల్లాలో వేలాదిమంది స్వాములు వివిధ మార్గాల మీదుగా శబరిమలైకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా మీదుగా రద్దీ అధికంగా ఉండటంతో శబరిమలైకు స్పెషల్‌ట్రైన్ రన్ చేయాలని రైల్వేశాఖను ఎంపీలు కోరారు.కాగా గతంలో భక్తులు రేణిగుంటకు వెళ్లి స్పెషల్‌ట్రైన్స్‌ను ఆశ్రయించేవారు.

స్పెషల్‌ట్రైన్ ఇలా: కాచిగూడ నుంచి కొల్లం మధ్య అయ్యప్పల బండి నడిచేలా సౌత్‌సెంట్రల్ రైల్వే రూపకల్పన చేసింది. 11, 13 తేదీల్లో 07187 కాచిగూడ నుంచి కొల్లం (సోమవారం), కొల్లం నుంచి కాచిగూడ (బుధవారం)కు నడపనున్నారు. ఎర్రగుంట్ల, కడప, రాజంపేటలో ఈ స్పెషల్ ట్రైన్‌కు హాల్టింగ్ ఇచ్చారు.01787 నంబరుతో కాచిగూడ నుంచి వచ్చేటప్పుడు ఎర్రగుంట్లకు ఉదయం 9.05. కడపకు 9.39, రాజంపేటకు 10.28కు చేరుకుంటుంది. 07188 నంబరుతో శబరిమలై నుంచి వచ్చేటప్పుడు రాజంపేటకు తెల్లవారుజామున 4.38, కడపకు 5.38, ఎర్రగుంట్ల 6.13కు చేరుకుంటుంది. అయ్యప్పస్వాములు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మిధున్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. గతంలో జిల్లా మీదుగా శబిరిమలైకు స్పెషల్‌ట్రైన్స్ నడిచేవి కాదు. సర్కారు ఏరియా నుంచి అధికంగా శబిరిమలైకు స్పెషల్స్ వెళ్లేవి. ఈసారి జిల్లా మీదుగా శబిరిమలైకు ప్రత్యేకరైలు నడపడం వల్ల అయ్యప్ప స్వాములు హర్షం వ్యక్తంచేస్తున్నారు. రద్దీని బట్టి మరో స్పెషల్‌ట్రైన్ కూడా వేసేందుకు ఎస్సీ రైల్వే యోచిస్తోందని డీఆర్‌యూసీసీ సభ్యుడు తల్లెం భరత్‌రెడ్డి తెలిపారు.



క్లుప్తంగా

సిమెంట్ లారీని ఢీకొన్న కారు



సిమెంట్ లారీని కారు ఢీకొన్న దృశ్యం

చిన్నమండెం : మండలంలోని కడప–బెంగ ళూరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి సిమెంట్ లారీని కారు ఢీకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. దేవగు డిపల్లె గ్రామ పంచాయతీలోని బాబూజీనగర్ కాలనీ దగ్గర గల దర్శ దేవళం వద్ద సిమెంట్ లారీని రోడ్డు పక్కన నిలబెట్టి ట్యాంకర్‌లో నుం చి సిమెంట్ తీస్తున్నారు. ఇదే సమయంలో రాయచోటి వైపు నుంచి వస్తున్న కేఏ41ఎంబీ 3311 నంబరు గల కారు ఢీకొనడంతో కారు ముందు భాగం పూర్తి స్థాయిలో దెబ్బతినింది. అయితే ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. దీనిపై ఎస్‌ఐ రమేష్‌బాబును వివరణ కోరగా తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అం దలేదని తెలిపారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

రామాపురం : మండలంలోని గువ్వలచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని పెట్రోల్ బంక్ వెనుక భాగంలో గురువారం జూదమా డుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. గువ్వలచెరువుకు చెం దిన దేవరకొండ నిత్యపూజయ్య, షేక్ షబ్బీర్, ఆలకుంట సుబ్బరాయుడు, మేకల ఆంజనే యులు, పటాన్ జాఫర్‌ఖాన్, షేక్ కరీముల్లా లను అరెస్టు చేసి వారి నుంచి రూ.10,790 స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రభుత్వ చౌక బియ్యం పట్టివేత

చెన్నూరు : చెన్నూరు అరుంధతినగర్‌లో కొం డు హరికృష్ణకు చెందిన రేకుల షెడ్డు వద్ద రవా ణాకు సిద్ధంగా ఉంచిన ప్రభుత్వ చౌక బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ అధికారులు రెడ్డప్ప, బాలగంగాధర్ రెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం తమకు అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికా రులు ఆకస్మికొంగా దాడి నిర్వహించారు. 133 ప్లాస్టిక్ సంచులలో ఉన్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వాటి బరువు 6,823 కేజీలు కాగా మొత్తం విలువ రూ. 2,76, 333గా ఉందని తెలిపారు.

విద్యుత్ ప్రమాదాలను నివారిద్దాం

రాజంపేట రూరల్ : విద్యుత్ వలన సంభవించే ప్రమాదాలను భద్రతా నియమాలను పాటించి నిలు వరిద్దామని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ ఎస్.రమణ సూచిం చారు. స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో గురువారం రాజంపేట, పుల్లంపేట మండల విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వీడి అప్రమత్తంగా ఉండాలన్నారు. కేటా యించిన ప్రదేశాలలో నివాసం ఉండి ప్రజలకు అం దుబాటులో ఉండాలని ఆదేశించారు. అ విధంగా నివాసం ఉండని వారికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీ లను నిలిపి వేస్తామని హెచ్చరించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పటికప్పుడు విధిగా పరిశీ లించాలన్నారు. లైన్‌ల సమీపంలో పెరుగుతున్న చెట్ల కొమ్మలను కత్తిరించి ముందస్తు మరమ్మతు చేసి నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. సమస్యలపై



అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్‌ఈ ఎస్.రమణ

వచ్చిన వినియోగదారులతో సిబ్బంది, అధికారులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. విధు లలో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డివి జన్ పరిధిలోని రాజంపేట, పెనగలూరు, పుల్లంపే ట, ఓబులవారిపల్లి, చిట్వేలి, రైల్వేకోడూరు, మం డల స్థాయి అధికారులతో డివిజన్ కార్యాలయంలో ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, డీఈఈలు సురేంద్రనాథ్, భాస్కర్, మురళీధర్‌రెడ్డి, ఏఈలు, జేఈలు, అకౌంట్ అధికారులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలి

పెనగలూరు (ఓబులవారిపల్లి): ప్రజలకు నిరంతరా యంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా సిబ్బం ది కృషి చేయాలని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ ఎస్.రమణ అన్నారు. గురువారం పెనగలూరులోని 33/11 సబ్ స్టేషన్ లైన్లను, ట్రాన్స్‌ఫార్మర్లను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్‌లో సిబ్బం దితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో రాజంపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుబ్రమణ్యం, ఏఈ సయ్యద్ షఫీ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

నిందితుడి నుంచి రూ. 36 లక్షలు రికవరీ చేసిన పోలీసులు

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు పట్టణం ఉంగ రాల నగర్‌లో నివాసం ఉంటున్న బాల సుబ్రమణ్యం, ఆయన కుమార్తె వద్ద నుంచి ఉద్యోగం ఇప్పిస్తానని కాకర రాజేష్ అనే వ్యక్తి రూ. 36 లక్షలు డబ్బులు తీసుకొని మోసం చేశాడు. ఈ సంఘటనలో గురు వారం కోడూరు ఎస్‌ఐ డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో సొమ్ము రికవరీ చేశారు. వివరాలిలా.. బాలసుబ్ర మణ్యం తన కుమార్తెను తిరుపతిలో చదివిస్తున్నాడు. ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తానని విజయనగరం జిల్లా దేవాడ గ్రామానికి చెందిన రాజేష్ మాయమాటలు చెప్పి రూ.36 లక్షలు తీసుకున్నాడు. ఎంతకూ స్పందిం చకపోవడంతో బాధితురాలి తండ్రి కోడూరు పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసుపై విచారణ చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి అతని వద్దనుంచి రూ. 36 లక్షలు రికవరీ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

నవశకం



వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అస్తవ్యవస్తంగా ఉన్న సర్కారు బడుల రూపురేఖలు మార్చేశారు.. పేదలకు సొంతింటి కల సాకారం చేస్తున్నారు. సచివాలయాల ద్వారా క్షణాల్లో ప్రతి పని జరుగుతోంది. ఫలితంగా పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యా రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకువ చ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు విద్య ప్రవేశపెట్టి పేద పిల్లలు ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. రూ. 3, 4, 5 తరగతుల విలీనం ద్వారా సబ్జెక్టుల వారి టీచర్లు అందుబాటులో ఉన్నారు. డిజిటల్ విద్యా విధానం కోసం తరగతి గదుల్లో ఐఎఫ్‌బీ, టీవీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. బైజూస్ ట్యాబులు విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తున్నాయి. జగనన్న విద్యా కానుక, నాడు–నేడు ద్వారా విద్యార్థులకు అద్భుతమైన, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావ రణం ఏర్పడింది. ఉత్తమ బోధన లభిస్తోంది. దీంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఉత్తీర్ణత శాతం కూడా మెరుగుపడింది.

- మడితాటి నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, జెడ్పీహెచ్ఎస్, సంబేపల్లె

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు



వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక సచివాలయ, వలంటీర్ వ్యవస్థ తీసుకు వచ్చారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వస్తున్నాయి. మా కుటుంబంలో నా పేరిట రైతు భరోసా, నా ఇద్దరి పిల్లల్లో ఒకరికి అమ్మ ఒడి, మరొకరికి విద్యా దీవెన అందుతోంది. అంతేగాక డాక్టర్లు కూడా ఇళ్ల వద్దకే వచ్చి వివిధ రకాల జబ్బులకు చికిత్స చేస్తున్నారు.

-మహబూబ్‌బాషా. పెద్దతిప్పసముద్రం

నూతన పరిశోధనలకు ప్రోత్సాహం

కురబలకోట: అంతర్జాతీయ సదస్సులు నూతన పరి శోధనలకు ప్రాణవాయులా పని చేస్తాయని తైవాన్, జర్మనీ, జపాన్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, యుఎస్ ప్రొఫెసర్లు పేర్కొన్నారు. ఆప్టిమైజేషన్స్ టెక్నిక్స్‌పై రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సు అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురు వారం ప్రారంభమైంది. తైవాన్ ఇన్ఫర్‌మేషన్ సైన్స్ ప్రొఫెసర్ వెన్ లియాంగ్ హ్వాంగ్ మాట్లాడుతూ వేగ వంతమైన పరిశోధనలకు, నూతన ఆవిష్కరణలకు ఈ సదస్సు తోడ్పడుతుందన్నారు. జర్మనీ ఈస్ట్ బవే రియన్ టెక్నికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ టట్యానా ఇవనో వ్వా మాట్లాడుతూ పరిశ్రమలకు చెందిన పరిశోధకులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలకు వారి అప్లికే షన్లు ఒక చోట చేర్చడానికి ఈ సదస్సు నాంది అన్నారు. జపాన్ గుకుషుయిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ యుకారి శిరోటా, ఆస్ట్రియా ప్రొఫెసర్ పీటర్ బర్గ్‌స్టాలర్, స్విట్జర్లాండ్ యూనివర్సిటీ అప్‌లె డ్ సైన్సెస్ ప్రొఫెసర్ సెడ్రిక్ బోర్నాండ్ మాట్లాడుతూ తాజా రచనలు, పరిశోధన ఫలితాలను ప్రదర్శిం



అంతర్జాతీయ సదస్సు ప్రారంభంలో విదేశాల ప్రొఫెసర్లు

చడానికి ,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సాఫ్ట్ కం ప్యూటింగ్ , ఇంటిలిజెంట్ సిస్టమ్స్ తదితర వాటికి సంబంధించి వివిధ సబ్జెక్టులపై ప్రత్యేక సెషన్స్ ఉం టాయన్నారు. యుఎస్ యూనివర్సిటీ గణిత శాస్త్ర వేత్త రాబర్ట్ కోజ్మా మాట్లా డుతూ ఈ సదస్సు వల్ల ప్రపంచంలో జరుగుతున్న పరిశోధనలను పరి చయం చేయడానికి ఉపయోగపడతాయన్నారు. టెక్నాలజీ పరంగా ప్రపంచం వేగంగా పురోగమి స్తోందన్నారు.

టీడీపీలో మైనారిటీలకు తీరని అవమానం

- వర్గాలుగా చీల్చి పార్టీకి దూరం పెడుతున్న నాయకులు
- ఏకపక్షంగా వ్యవహరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి
- మైనారిటీ సదస్సుకు స్పందన కరువు
- హాజరుకాని మైనార్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు

మదనపల్లె : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో మైనారిటీలను తీరని అవమానానికి గురిచేస్తూ, వర్గాలుగా చీల్చి పార్టీకి దూరం చేస్తున్నారని టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు ధ్వజమెత్తారు. గురు వారం ప్రెస్‌క్లబ్ వేదికగా తెలుగుదేశం పార్టీలో మైనా రిటీలను చిన్నచూపు చూస్తుండటంపై నాయకుడు మహబూబ్‌ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్‌చార్జి దొమ్మల పాటి రమేష్ కార్యాలయంలో నియోజకవర్గస్థా యిలో మైనారిటీ సదస్సు నిర్వహిస్తే.. దానికి పార్టీ సీనియర్ నాయకులను ఆహ్వానించకపోవడం, కనీసం కార్యక్రమం గురించి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. తమకు అనుకూ లంగా ఉన్న ఒకరిద్దరితో తూతూమంత్రంగా సదస్సు నిర్వహించడంపై ధ్వజమెత్తారు. రాజంపేట పార్లమెంటరీ పరిధిలో రాజంపేట, పీలేరు నియో జకవర్గాలో నిర్వహించిన మైనారిటీ సదస్సులకు హాజరైన టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ సదస్సుకు హాజరయ్యేం



ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ మైనారిటీ నాయకుడు మహబూబ్‌ఖాన్

దుకు మదనపల్లెకు వచ్చి, నాయకులు లేకపోవడం పై కార్యక్రమానికి రాకుండానే వెళ్లిపోయారంటే పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, భుజాలపై జెండా మోసిన మైనారిటీ నాయకులను కాకుండా కొత్త ముఖాలను తెరపైకి తీసుకువచ్చి, కేవలం 10 మందితో సదస్సు నిర్వహించడమేంటని మండిపడ్డారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో 14 నియోజకవర్గాలకు కలిపి గతంలో ఇదే నాయకులు సదస్సు నిర్వహిస్తే కేవలం 300 మంది మాత్రమే హాజరయ్యారన్నారు. నేడు నియోజకవర్గ స్థాయిలో సదస్సు నిర్వహిస్తే కేవలం 10 మంది హాజరయ్యారంటే..రాను రాను పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవా లన్నారు. ఇదిలాఉండగా పట్టణంలో నిర్వహించిన మైనారిటీ సదస్సుకు ఇన్‌చార్జి దొమ్మలపాటి రమేష్ నుంచి తమకు ఆహ్వానం అందలేదని మాజీ సర్పం చ్ పఠాన్ ఖాదర్‌ఖాన్, మరికొందరు ద్వితీయశ్రేణి నాయకులు పార్టీ అగ్రనాయకులకు తెలుపుకుని ఆవే దన చెందినట్లు సమాచారం.

రేడియేటర్ నీళ్లు పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లె : రేడియేటర్‌లోని వేడినీళ్లు ముఖంపై పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ సంఘటన బుధవారం సత్యసాయిజిల్లా తనకల్లు మండలంలో జరిగింది. మండలంలోని కొత్తపల్లెకు చెందిన ఆంజనేయు లు(50) వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. బుధ వారం సాయంత్రం గ్రామానికి వచ్చిన ఓ ఐషర్ వాహనం మరమ్మతుకు గురికావడంతో వాహన డ్రైవర్, క్లీనర్ రిపేరి చేసుకుంటున్నారు. ఈలోపు ఆం జనేయులు అక్కడకు వెళ్లి వారిని గమనిస్తూ, వాహన రేడియేటర్‌ను తెరిచాడు. దీంతో ఒక్కసా రిగా రేడియేటర్‌లోని వేడినీరు ఆంజనేయులు ముఖం, శరీరంపై పడటంతో తీవ్రంగా గాయ పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికంగా చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం గురువారం 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు

మదనపల్లె : వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు వ్యక్తులు గాయపడి స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుర్రంకొండ మండలం ఎల్లుట్లకు చెందిన రామచంద్ర(45) తనకు కొడుకు వరుసయ్యే ఈ.హరి(21)తో కలిసి మదనపల్లె మండలం ఎనుములవారిపల్లెలోని కుమార్తె ఇంటికి శుభకార్యానికి వచ్చాడు. కార్యక్రమం అనంతరం గురువారం స్వగ్రామం ఎల్లుట్లకు ఇద్దరూ ద్విచక్రవాహనంలో బయలుదే రారు. మార్గమధ్యంలోని సీటీఎం రైల్వేగేట్ సమీపం లో ఉన్న కల్యాణమండపం వద్ద ఓ ప్రైవేట్ వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. దీంతో వాహనంలోని రామచంద్ర, హరి ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా పుంగనూరు లక్కుంటకు చెందిన భార్యాభర్తలు ఆరీఫుల్లా, యాస్మిన్‌తాజ్ వ్యక్తిగత పనులపై మదనపల్లెకు వచ్చారు. తిరిగి ఇంటికి వెళు తుండగా, బసినికొండ వద్ద వీరి ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొంది. ప్రమాదంలో వీరు గాయపడగా, స్థానికులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా పట్టణంలోని రెడ్డీస్ కాలనీకి చెందిన వెంకటరమణరాజు(59) వ్యక్తిగత పనులపై పట్టణం లోకి వచ్చి వెళుతుండగా, బెంగళూరు బస్టాండ్ పెట్రోల్ బంకు వద్ద ఆటో ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన బాధితుడ్ని స్థానికులు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంబంధిత పోలీసులు కేసులు విచారణ చేస్తున్నారు.

మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.1384/E1/2020 తేది.07.12.2023

ఈ-ప్రొక్యూర్‌మెంట్ Short టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ. నెం.	Funds	Tender ID Nos.	పనుల సంఖ్య	పని అంచనాల మొత్తము (ECV)
1.	Gen Funds	697563, 697582, 6975627, 697815, 697827 697839, 697849, 697855, 697858, 697863, 697864, 697872, 697874, 697879, 697882, 697917, 697921, 697938, 697975, 697999, 698006, 698052, 698054, 698055, 698060, 698063, 698066	27	282.09 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market Place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 07.12.2023 : 11.00 A.M

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 15.12.2023 : 11.00 A.M & 23.12.2023 : 04.00 P.M

బిడ్ డాక్యుమెంట్ స్వీకరించుటకు చివరి తేది : 15.12.2023 : 11.15 A.M & 23.12.2023 : 04.15 P.M

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు / నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కమిషనరు, మదనపల్లె పురపాలక సంఘము

రైలు కింద పడి ఇంటర్ విద్యార్థి మృతి





రైలు పట్టాలపై విద్యార్థి మృతదేహం, పవన్‌కుమార్ రెడ్డి ఐడీ కార్డు

కురబలకోట : మదనపల్లె పట్టణంలో ఓ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థి వై.పవన్ కుమార్ రెడ్డి (17) గురువారం మధ్యాహ్నం కురబలకోట రైల్వే స్టేషన్ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి మృతి చెందాడు. ప్రమా దవశాత్తు జరిగిందా..లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్నది విచారణలో తేలాల్సి ఉంది. ఇతని తండ్రి వెంకట్రమణారెడ్డి మదనపల్లె పట్టణంలోని శ్రీవారి నగర్‌లో చేనేత మగ్గాలు నిర్వహిస్తున్నాడు. ఇద్దరు సంతానంలో ఇతను చిన్న వాడు. వీరి స్వగ్రామం తంబళ్లపల్లె మండలంలోని మొరుసుపల్లె బురుజు. కొన్నేళ్లుగా మదనపల్లెలో స్థిరపడ్డారు. చదువులో బాగా రాణిస్తున్న విద్యార్థి రైలుకింద ఎందుకు పడ్డాడన్నది తెలియరాలేదు. రైల్వే పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

షార్ట్ సర్క్యూట్‌తో లారీలో మంటలు

ముద్దనూరు : ముద్దనూరు–జమ్మలమడుగు రహదారిలో స్థానిక బైపాస్ ఓవర్‌బ్రిడ్జి వద్ద షార్ట్ సర్క్యూట్‌తో లారీలో మంటలు వ్యాపించాయి. గురువారం ముద్దనూరు వైపు వస్తుండగా లారీ క్యాబిన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.

గుర్రంకొండలో పిచ్చికుక్క వీరంగం

- పదిమందికి గాయాలు
- బెంబేలెత్తిన జనం

గుర్రంకొండ : మండల కేంద్రమైన గుర్రంకొండలో పిచ్చి కుక్క వీరంగం సృష్టించింది. కనిపించిన వారిపై దాడిచేసి ఇష్టానుసారం కరిచివేయడంతో పదిమందికి గాయాలైన సంఘటన గురువారం జరి గింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక బలిజగడ్డ, ఇందిరమ్మ కాలనీలో రాత్రి ఉన్నట్టుండి పిచ్చి కుక్క చొరబడింది. వీధుల్లో తిరిగేవారు, ఇళ్ల ముందర కూర్చొన్న ప్రజలపై ఇష్టానుసారం దాడి చేసి కరిచిం ది. దీంతో జనం బెంబేలెత్తిపోయి ఇళ్లలోకి పరుగులు తీశారు. పలువురు పిచ్చికుక్కను కొట్టేందుకు వెంబ డించారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతంలోకి చొరబడి కనిపించిన వారిపై దాడులు చేస్తూ వెళ్లింది. పిచ్చికుక్క దాడిలో గ్రామానికి చెందిన అమ్రు





పిచ్చికుక్క కరిచిన దృశ్యం

త(18), లక్ష్మమ్మ(65), రెడ్డెప్ప(62), కుషాల్ (03), రమణ(32), నరసింహులు(45)లతో పాటు మరో నలుగురికి రక్త గాయాలయ్యాయి. గాయప డిన వారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతు న్నారు. అయితే ఇంకా పిచ్చికుక్క జాడ తెలియ రాలేదు. దీంతో రాత్రిళ్లు ఇంకా ఎంత మందిపై దాడి చేస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నేటి నుంచి వీరభద్రస్వామి పశ్చిమ రాజగోపుర కుంభాభిషేకం


రాయచోటిటౌన్ : రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభ ద్రస్వామి వారి ఆలయ పశ్చిమ రాజ గోపుర కుంభాభిషేకం, సాల హార మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో శ్రీ మఠం పరమేశ్వర స్వామి వేదపండితులు, వారి శిష్య బృందం హోమాలు, పూజలు నిర్వ హించనున్నట్లు ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డీవీ రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలంరెడ్డి దశరథరామిరెడ్డిలు తెలిపారు. పశ్చిమ రాజగోపురం నిర్మాణం కోసం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి రూ.1.58 లక్షలు నిధులు మంజూరు చేశారని చెప్పారు. అలాగే స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగేందుకు మాడవీధుల ఏర్పా టుకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో మున్సిపల్ నిధుల నుంచి రూ.35లక్షలు మంజూరు చేశారని వివరించారు. భక్తులు వేలాదిగా తరలి వచ్చి హోమాలను, పూజలను విజయవంతం చేయాలని కోరారు.



ప్రారంభానికి సిద్ధంగా పశ్చిమ రాజగోపురం

బ్రహ్మంసాగర్‌లో దూకి వ్యక్తి ఆత్మహత్య

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంసాగర్‌లో దూకి గురువారం జయదేవరెడ్డి(39) అనే వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడు. యువకుడు నీటిలో దూకిన విషయాన్ని గమనించిన పర్యాటకులు గట్టిగా కేకలు వేశారు. ఈ క్రమంలో సమీపంలో ఉన్నవారు పోలీసులకు సమాచారం అందిం చారు. ఎస్‌ఐ విద్యాసాగర్ తమ సిబ్బందితో వెళ్లి బ్రహ్మంసాగర్‌లో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రొద్దుటూరులోని గోకుల్ నగర్‌కు చెందిన జయదేవరెడ్డిగా గుర్తించారు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉండగా, బతుకు దెరువు కోసం ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకున్నాడు. అయితే భారీగా అప్పులు కావడం తో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ తెలిపారు.



జయదేవరెడ్డి మృతదేహం

తూము షట్టర్ పడి లస్కర్ మృతి

ఖాజీపేట : చెరువులో నీరు వృథా కాకుండా చేసిన ప్రయత్నంలో షట్టర్ మీద పడి లస్కర్ మృతి చెందాడు. వివరాలు ఇలా.. ఖాజీపేట మండలం రావులపల్లె గ్రామంలో చెరువు ఉంది. కేసీ కాలువ నుంచి వచ్చిన నీటితో చెరువును నింపారు. దీంతో చెరువు దిగువన వరి సాగుకు నీరు వదిలారు . అయితే చెరువు తూము వద్ద నీటి వృథా జరుగుతుండటం గమనించిన లస్కర్ బండి ప్రభాకర్ నీటి వృథాను అరికట్టేందుకు చెరువులోకి దిగాడు. అయితే ప్రమాదవశాత్తు తూము షట్టర్ ఊడి ప్రభా కర్‌పై పడటంతో నీటిలోనే మృతి చెందాడు. అక్కడే ఉన్న స్థానికులు అతన్ని బయటకు తీసేం దుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. విషయం తెలుసుకున్న ఖాజీపేట ఎస్‌ఐ రాజరాజేశ్వర్ రెడ్డి క్రేన్ తెప్పించి మృతదేహాన్ని బయటకు తీశారు.



చనిపోయిన లస్కర్ బండి భాస్కర్

బైకును ఢీకొన్న ట్రాక్టర్



పవన్ మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య, బంధువులు




నాన్నకు ఏమైందని దీనంగా చూస్తున్న చిన్నారి

యువకుడు దుర్మరణం

సంబేపల్లె : మట్టిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బైకును ఢీ కొనడంతో పారి పవన్ (27) అనే యువకుడు దుర్మ రణం చెందిన సంఘటన సంబేపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మం డల పరిధిలోని నారాయణరెడ్డిపల్లె పంచాయతీ, యర్రగుంట్ల హరిజనవాడకు చెందిన పవన్ సొంత పనుల నిమిత్తం బైకులో రాయచోటికి వెళ్లాడు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో ఎదురుగా ఎర్రమట్టిలోడుతో వస్తున్న ట్రాక్టర్ పవన్ వెళ్తున్న బైకును ఢీకొంది. ఈ ప్రమా దంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి పెద్దదిక్కు మృతి చెందడంతో భార్య పద్మావతి, ముగ్గురు పిల్లలు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ షరీఫ్ పరిశీలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మదనపల్లెలో..

మదనపల్లె : మద్యం మత్తులో యువకుడు బైక్‌తో కారును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం రాత్రి పట్టణంలో జరిగింది. మోతీనగర్‌కు చెందిన ఫయాజ్‌అలీ కుమారుడు షేక్‌పర్దీన్ (24) పట్టణం లోని సామ్‌సంగ్ కేర్‌లో పనిచేస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి ద్విచక్రవాహనంలో మోతీనగర్‌లో వేగం గా వెళుతూ, ఎస్‌బీఆర్ లేఅవుట్ సమీపంలోని ఇంటి ముందు పార్క్‌చేసిన ఖదిరుల్లాఖా న్‌కు చెందిన కారును ఢీకొన్నాడు. ప్రమాదంలో పర్దీన్ తీవ్రంగా గాయ పడి పొట్టపేగులు బయటకు వచ్చాయి. వెంటనే స్థానికులు యువ కుడిని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడ్డ పర్దీన్